www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 18 | ఆగస్టు | 2026 | పేజీలు: 08



## భయపడొద్దు

బాలికలకు భరోసా

మెరుగైన వైద్యం అందించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి

2




# చిక్కుల్లో గణేష్
# చుట్టూ ఆర్థిక వల

లిక్కర్ డాన్ గణేష్ లీలలు

మద్యం సిండికేట్ డాన్ "గణేష్" వ్యవహారంలో కొత్త మలుపు..!

వరుస ఫిర్యాదులతో కలకలం



ఇల్లెందు / అక్షిత న్యూస్: అతనో లిక్కర్ డాన్. మద్యం వ్యాపారంలో ఆరితేరాడు.అధికారులను మచ్చిక చేసుకుని దుకాణాలు ఇప్పిస్తామని పలువురి నుంచి డబ్బులు గుంజాడు. షాపులు రాలేదు. కేటాయించిన కొన్నింటిలో పెట్టుబడుల రూపంలో బడా బాంబుల నుంచి పెట్టుబడుల రూపేణ వసూళ్లు. పెట్టిన పెట్టుబడులపై రాబడి విషయం వత్తిళ్లు. ఇదిగో అదిగో అంటూ కాలయాపన.ఉమ్మడి ఖమ్మం జిల్లాఎక్సైజ్ శాఖలో పనిచేసిన ఓ అధికారి చుట్టూ చోటుచేసుకున్న పరిణామాలు ..మిగతా 2లో

## సెప్టెంబర్ 16లోగా అభ్యంతరాలకు
# గడువు

అక్టోబర్ 19 న తుది ఓటరు జాబితా

కలెక్టర్ చంద్ర శేఖర్



నల్గొండ, అక్షిత ప్రతినిధి: ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు, వాదనలను సెప్టెంబర్ 16 లోగా తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలన్నింటిని అక్టోబర్ 15లోగా పరిష్కరించి తుది ఓటరు జాబితాను అక్టోబర్ 19న ప్రచురించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని, ఎవరైనా ఓటర్లు, లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటరు జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 17 నుండి, సెప్టెంబర్ 16 వరకు తెలియజేయవచ్చని చెప్పారు. ఇలా వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి అక్టోబర్ 15 లోగా పరిష్కరించడం జరుగుతుందని, తదనంతరం ..మిగతా 2లో

# ఆరుతడి పంటలు మేలు



పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, అక్షిత బ్యూరో: రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయా లని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి నీటిపారుదల శాఖ ఎస్.ఈ. విష్ణు ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ..మిగతా 2లో

# రాములోరి ఆలయానికి కొత్త శోభ

రూ.40 లక్షలతో పునర్నిర్మాణం

విద్య, వైద్యం, సాగునీటికి పెద్దపీట

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



లోకేశ్వరం, ఆగస్టు 17అక్షిత న్యూస్ : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలో శ్రీ రామాలయ పునర్నిర్మాణ పనులకు ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ సోమవారం శంకుస్థాపన చేశారు.దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన సీజీఎఫ్ నిధులు రూ.40 లక్షలతో చేపట్టనున్న ఆలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చేతుల ..మిగతా 2లో

## భయపడొద్దు

**బాలికలకు భరోసా**

**మెరుగైన వైద్యం అందించాలి**

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**చేర్యాల, అక్షిత ప్రతినిధి :** కస్తూరిబా గాంధీ బాలికలను ప్రతి క్షణం గమనిస్తూ, మెరుగైన వైద్యం అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి డాక్టర్లను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ చేర్యాల పట్టణంలోని సామాజిక ఆసుపత్రిని సందర్శించి ఈనెల16న ఆదివారం మద్దూరు మండలం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన సంఘటన విచారకరమైనదని, బాలికల ఆరోగ్యం మెరుగయ్యేంత వరకు మంచి వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మీరు ధైర్యంగా ఉండాలని, డాక్టర్లు సూచించిన విధంగా మెడిసిన్, ఆహారం తీసుకోవాలని, భయం మన దరిదాపుల్లో రాకూడదని మీకు మంచి వైద్యం అందిస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. బాలికలకు ఆరోగ్యం నిలకడగా ఉందని ఆరోగ్యం మెరుగయ్యేంత వరకు మంచి వైద్యం అందిస్తామని ఎలాంటి ఆందోళన చెందవద్దని పిల్లల తల్లిదండ్రులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్, వైద్యాధికారు లు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 16 లోగా అభ్యంతరాలకు గడువు



**మొదటి పేజీ తరువాయి...**

అక్టోబర్ 19 న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో పేర్లు, లింగం, వయస్సు, చిరునామా, డివిజన్, పోలింగ్ స్టేషన్ తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ఈఆర్వో ,ఏఈఆర్వోలు పరిశీలించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

ప్రతి అభ్యంతరానికి సంబంధించి ప్రత్యేకంగా ఫైల్ ఏర్పాటు చేసి, సంబంధిత రికార్డులను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. తుది ఓటరు జాబితా పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, డ్రాఫ్ లిస్టులోని వివరాలను వారికి అందుబాటులో ఉంచి అభ్యంతరాలు, తప్పులను పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఎల్ఏలతో సమావేశాలు నిర్వహించి వారికి తగిన సూచనలు ఇవ్వాలని, పోలింగ్ కేంద్రాల వివరాలు, భవనాలు, ఫొటోలు తదితర అంశాలను పరిశీలించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ సక్రమంగా జరిగేలా చూడాలని, ఇది వరకే గుర్తించిన ప్రదేశాలలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల వివరాలలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి దేవ రాజ్ , ఆర్డీవోలు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

# చిక్కుల్లో గణేష్ చుట్టూ ఆర్థిక వల

**మొదటి పేజీ తరువాయి...**

ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే సదరు అధికారిపై పలు ఆరోపణలు, ఫిర్యాదులు నమోదైన నేపథ్యంలో తాజాగా మరికొన్ని అంశాలు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదులు, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు అందిన సమాచారం అధికారుల వ్యవహారశైలిపై పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. సంబంధిత వ్యవహారంలో గతంలో జరిగిన పరిణామాలను పరిశీలిస్తే.. గణేష్ అనే వ్యక్తికి సంబంధించిన అంశాల్లో వివిధ వర్గాల నుంచి ఫిర్యాదులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఒక పోలీస్ ఫిర్యాదు ఉండగా, తాజాగా మరో ముగ్గురు కూడా గణేష్‌పై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో ఈ అంశం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఎక్సైజ్ శాఖలో పనిచేసి ఒక అధికారి వ్యవహరించిన తీరుపైనా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పరిధికి మించి వ్యవహరించారనే విమర్శలతో పాటు, కొన్ని విషయాల్లో నిబంధనలను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలు



ఉన్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? అధికారిక రికార్డుల్లో ఏముంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**ఫిర్యాదులపై విచారణ ఎక్కడ?**

గణేష్‌కు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో పోలీస్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంది? ఫిర్యాదులపై దర్యాప్తు ఏ దశలో ఉంది? ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలకు సంబంధించి సాక్ష్యాధారాలు సేకరించారా? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అదే సమయంలో ఎక్సైజ్ శాఖలో ఉన్నతాధికారుల దృష్టికి వచ్చిన ఆరోపణలపై శాఖాపరమైన విచారణ జరిగిందా ? లేదా అన్నది కూడా తెలియాల్సి ఉంది.

**అధికారుల మౌనంపై ప్రశ్నలు?**

ఒకవైపు వరుసగా ఫిర్యాదులు వస్తున్నప్పటికీ మరోవైపు సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడంపై పలువురు ప్రశ్నలు సంధిస్తున్నారు. ఫిర్యాదులపై వాస్తవాలను వెలికితీసేందుకు సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంలో పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారిక రికార్డులు, ఫిర్యాదుల వివరాలు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు వెలుగులోకి వస్తే పూర్తి వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. అప్పటివరకు వెలువడుతున్న ఆరోపణలను అధికారికంగా ధ్రువీకరించాల్సిన అవసరం ఉంది.

# ఆరుతడి పంటలు మేలు

**మొదటి పేజీ తరువాయి...**

ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం, భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌తో పాటు రానున్న రబీ సీజన్‌లోనూ నీటి లభ్యత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని మొదటి ప్రాధాన్యతగా త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని, గొలలవాగు ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులలోనూ వరి సాగుకు అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలిపారు. వరి పంటకు ఒక ఎకరాకు అవసరమయ్యే నీటితో సమానమయ్యే నీటిని వినియోగించి సుమారు 3 నుంచి 4 ఎకరాలలో ఆరు తడి పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులు వరి నాట్లు వేస్తే పంటకు అవసరమైన నీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో పంట ఎండిపోయే ప్రమాదం, దిగుబడి తగ్గడం, ధాన్యం నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నీటి కొరత కారణంగా వరి గింజ పరిమాణం తగ్గి, దిగుబడి తగ్గడంతో పాటు పంటను మార్కెట్‌లో విక్రయించడంలోనూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు ఎంచుకోవాలని, ఈ పంటలకు అవసరమైన మేరకు నీటిని అందించగలిగే అవకాశం ఉన్నందున పంటలు విజయవంతంగా సాగయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన విత్తనాలను కూడా అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు తదితర పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తోందని, మొక్కజొన్నకు బహిరంగ



మార్కెట్‌లో గరిష్ట మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జూన్ 1వ తేదీ నుంచే రైతులకు పంటల ఎంపికపై అవగాహన కల్పిస్తున్నామని, అయినప్పటికి కొంతమంది రైతులు వరి సాగు చేయాలని నిర్ణయిస్తే భవిష్యత్తులో నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. భూగర్భ జలమట్టాలు తగ్గిన నేపథ్యంలో బోర్లపై ఆధారపడే రైతులు సైతం నీటి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులు పరిస్థితులను అంచనా వేసి నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత నీటి పరిస్థితులపై రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించడంలో మీడియా సంస్థలు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో నీటి లభ్యత, వర్షపాతం విషయంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం అవసరమని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించాలంటే వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వరి సాగు చేసి నీటి కొరతతో పంట నష్టపోయే కంటే మొక్కజొన్న, కంది, పెసలు, మినుములు, అలసందులు వంటి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని తెలిపారు. రైతులు నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, సాగునీటి శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి ఆలయానికి కొత్త శోభ



**మొదటి పేజీ తరువాయి...**

మీదుగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ... ప్రజల విశ్వాసానికి ప్రతీకలైన ఆలయాల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు.

**విద్యార్థుల కోసం క్రీడా ప్రాంగణం ప్రారంభం**

గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

**విద్య, వైద్యం, సాగునీటికి అధిక ప్రాధాన్యం**

నియోజకవర్గ అభివృద్ధిలో విద్య, వైద్యం,సాగునీరు ప్రధాన అంశాలుగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

రాజుర గ్రామానికి సంబంధించిన రోడ్ల మరమ్మతులు,లిఫ్ట్ ఇరిగేషన్ పనులు,గోవింద్ చెరువు మరమ్మతులు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్యామల,ముత్త గౌడ్, అధికారులు,తహసీల్దార్ సూర్యారావు,మండల విద్యాశాఖ అధికారి చంద్రకాంత్,మండల సీనియర్ నాయకులు భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు,మాజీ సర్పంచ్ మెండే శ్రీధర్,బిజెపి మండల అధ్యక్షుడు బోడికే సాయన్న,జిల్లా కార్యదర్శి నల్ల రమేష్, మహిళ మోర్చా అధ్యక్షులు సరస్వతి, సంటెన్న,బద్దం బోజారెడ్డి,కొందాపురం రాజశేఖర్, ఒడ్నాల మురళి, రాజుర లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీ చైర్మన్ అయిటీ అనిల్, కార్యకర్తలు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**





నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను అధికారులు సత్వరం పరిష్కరించి, ఆ వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు.

సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.చెన్నయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ....., ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ఎప్పటికప్పుడు పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కరించిన అనంతరం ఆ సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని ఆదేశించారు.

ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలోకి రాని పక్షంలో, దరఖాస్తును సంబంధిత శాఖకు లేఖ ద్వారా పంపించి, ఆ విషయాన్ని ఫిర్యాదుదారునికి తెలియజేయాలని సూచించారు. ఏదైనా సమస్యను నిబంధనల ప్రకారం పరిష్కరించడం సాధ్యం కాకపోతే, ఆ విషయాన్ని స్పష్టంగా ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అంతేతప్ప దరఖాస్తులను తమ వద్ద పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు.

ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి కార్యాలయం, నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులకు కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 36 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 20 మండలాల పరిధిలో తొలిరోజు నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగుల పంచమికి శివాలయాల్లో భక్తుల సందడి





రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో: నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనగర్ శివాలయం, విశ్వనాథ ఆలయం, సాయిబాబా ఆలయం, మల్లేశ్వర స్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. నాగుల పంచమి సందర్భంగా భక్తులు సంప్రదాయబద్ధంగా నాగదేవతలకు పూజలు నిర్వహించి, పుట్టలకు పాలు పోశారు. మహిళలు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని పుట్టలకు పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవతలను పూజించడం ద్వారా కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తులు విశ్వసించారు.

ఆలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి దర్శనానికి అవకాశం కల్పించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నాగుల పంచమి పర్వదినం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణాలు భక్తుల సందడి, శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నాగదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# షాలెం ఎంబి సంఘం చర్చి షెడ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: మహబూబ్‌నగర్ నగరంలోని షాలెం ఎంబి సంఘంలో ముడా నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన నూతన చర్చి షెడ్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల అభివృద్ధికి, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ముడా నిధులతో నిర్మించిన ఈ షెడ్ వల్ల సంఘ సభ్యులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. మహబూబ్‌నగర్ నగర అభివృద్ధిలో ప్రతి వర్గం, ప్రతి సంఘం భాగస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, స్థానిక కార్పొరేటర్ వాణి శ్రీ ప్రశాంత్, కల్వరి ఎంబి చర్చి పాస్టర్ వరప్రసాద్, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు దాసరి సామెల్, సంఘం ప్రతినిధులు ఎంఎస్ రవికుమార్, టైటస్ రాజేందర్, చిన్న రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శివ కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆర్థిక చేయూత



రామన్నపేట అక్షిత ప్రతినిధి: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యాల శివ మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి శివ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా రూ.16,300 ఆర్థిక సహాయాన్ని శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శివ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులను స్థానికులు అభినందించారు.

## శివ కుటుంబానికి గల్లీ బాయ్స్ యూత్ ఆర్థిక సహాయం



రామన్నపేట అక్షిత ప్రతినిధి: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యాల శివ మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసు కున్న గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి, మృతుడి కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ.9,600 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. శివ కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన గల్లీ బాయ్స్ యూత్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నోముల మత్య కళ్యాణ్, చిప్పలపల్లి మధు, నోముల సాయి తేజ, నోముల పరమేష్, ముత్యాల చరణ్ గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## లింగాల మండలంలో ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు

**నాలుగు రెవిన్యూ, ఒకటి ఉపాధి హామీ పథకం**

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి, తాసిల్దార్ బి వెంకటేష్ అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి ప్రజా వారి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలలో ఏ సమస్య ఉన్న ప్రజావాణి దృష్టికి ప్రతి సోమవారం తెలియజేయాలని సూచించారు. ఇటీ ప్రజావాణిలో వారిలో అన్ని శాఖల అధికారులు ఉంటావని. అన్నారు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు రెవిన్యూ కు సంబంధించి నాలుగు దరఖాస్తులు. ఉపాధి హామీ గురించి ఒక దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఖాదర్ భాష, విద్యుత్ శాఖ ఏఈ అప్పలనాయుడు. పంచాయతీరాజ్ నుండి ఏఈ శ్రీనివాసులు. విద్యాశాఖ నుండి ఎంఈఓ బషీర్ అహమద్. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ అక్బర్ బాషా. వ్యవసాయ శాఖ అనిల్. ఎంపీ ఓ రాముడు. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. పశు వైద్యాధికారి ప్రియాంక, ఐకెపి నుండి వెలుగు సిసి చందు. ఉపాధి హామీ పథకం నుండి ఏపీవో ఇమామ్ అలీ. ఎస్సీ హాస్టల్, బీసీ హాస్టల్, ఎస్టీ హాస్టల్, నుండి హాస్టల్ వార్డెన్లు బాలస్వామి పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

### హబ్సిగూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 17:** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి షరతులు, ఆటంకాలు లేకుండా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హబ్సిగూడ చౌరస్తా వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఊరట కల్పిస్తున్నాయని అన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. పథకాల అమలులో ఎలాంటి కొత్త షరతులు, ఆంక్షలు విధించకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పథకాలపై ఆధారపడుతున్న పేద కుటుంబాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. హబ్సిగూడ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాతో కొంతసేపు నిరసన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాల పరిరక్షణ కోసం తమ మద్దతు తెలిపారు.

## ఉత్తమ తహసీల్దారును సన్మానించిన ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలకు వివిధ విభాగాల్లో ఎమ్మార్వో గా ఉత్తమ సేవలు అందించినందుకుగాను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆగస్టు 15న ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికై ప్రశంస పత్రము అందుకున్న చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయిని సోమవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రతినిధుల చేతుల మీదుగా వీరబాయి ఉత్తమ తహసీల్దార్ అవార్డును అందుకోవడం సంతోషదాయకమన్నారు. ఎమ్మార్వో వీరబాయి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, గుత్తా వెంకట్‌రెడ్డి, బత్తుల శ్రీహరి, తూర్పుంటి రవి, లచ్చునాయక్, తిగుళ్ల బాలరాజు, జీపీవోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగల ఆటకు చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు




**నిర్మల్,అక్షిత ప్రతినిధి:** ఆగస్టు జిల్లాలో వరుసగా జరుగుతున్న దేవాలయ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసులకు నిర్మల్ పోలీసులు చెక్ పెట్టారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'టైగర్స్ టాస్క్ ఫోర్స్' సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుంది.

రాజశేఖర్, రాజేశ్వర్, శ్రీకాంత్, రామ్‌చరణ్, క్రాంతి అనే ఐదుగురికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 25 దొంగతనాల కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరి నుంచి 3 ద్విచక్ర వాహనాలు, 7.5 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి, 5 మొబైల్ ఫోన్లు



స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే 16 కేసులకు సంబంధించిన చోరీ సొత్తును రికవరీ చేశారు.

నిర్మల్ టౌన్, రూరల్, మామడ, సారంగాపూర్, లోకేశ్వరం, లక్ష్మణచాంద, తానూర్ తదితర ప్రాంతాల్లో జరిగిన పలు ఆలయ, ఇళ్ల దొంగతనాలు, చోరీ యత్నాలను పోలీసులు ఛేదించారు. ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరం, ఏలూరు ప్రాంతాల్లో జరిగిన ఆలయ చోరీల్లోనూ నిందితుల ప్రమేయాన్ని గుర్తించారు.

కేసుల ఛేదనలో కృషి చేసిన భైంసా ఏ ఎస్ పి సాయి కిరణ్ ఐపీస్ , నిర్మల్ డీస్పీ శ్రీనివాస్, సీఐ లు, ఎస్సై లు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలను రద్దు చేస్తే సహించం

### కౌంటర్ పిటిషన్ దాఖలు చేయించి స్టే ఎత్తివేయించండి

### రాష్ట్రంలో ఆడపడుచులను అవమానపరుస్తున్న కాంగ్రెస్ సర్కార్

### కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల రద్దుపై నిరసన

### చౌరస్తాలో రోడ్ ను బైఠాయించిన బిఆరెస్ నాయకులు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలను రద్దు చేస్తే సహించం అని, కౌంటర్ పిటిషన్ దాఖలు చేయించి స్టే ఎత్తివేయించాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బిఆరెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హై కోర్ట్ స్టే విధించడం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బిఆరెస్ నాయకులు కొత్తకోటలో మానవహారం నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు మాట్లాడుతూ వెంటనే హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ ద్వారా కౌంటర్ పిటిషన్ దాఖలు చేయించి స్టే ఎత్తివేయించండి..లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు అండగా ఉండడానికి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి..షాదీ ముబారక్ పథకాలను రద్దు చేస్తే సహించమని.. ఉద్యమాన్ని ఉధృతం చేసి పేద ప్రజల పక్షాన ఉంటామని హెచ్చరించారు. ఇప్పటికే రైతు బీమా పథకం ప్రీమియం చెల్లించకుండా చనిపోయిన 7500 రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని..వెంటనే ఆలస్యం చేయకుండా ప్రీమియశీను చెల్లించి..రైతు బీమా పథకంను కొనసాగించాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ సీడిసి చైర్మన్ బీసం చెన్న కేశవరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు గిన్నే కొండారెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అయ్యన్న, మాజీ ఎంపిటిసి సత్యం యాదవ్ లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల, పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యారణ్యపురి, బాలాజీనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### మున్సిపల్ సాధారణ నిధులతో

### డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు వేగంగా శ్రీకారం చుడుతున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరపాలక సంస్థ 3వ డివిజన్ విద్యారణ్యపురిలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. కాలనీల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం 23వ డివిజన్ బాలాజీనగర్ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నగర అభివృద్ధిలో భాగంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేయర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 3వ డివిజన్ కార్పొరేటర్ సాదినేని లావణ్య మునిందర్, 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం, మున్సిపల్ అధికారులు, నాయకులు, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తులం బంగారం దేవుడెరుగు..!?

**కనీసం పేదింటి "కళ్యాణమైన" జరిపించండి**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ డిమాండ్**

**షాద్ నగర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా - ఆందోళన**

**ఆందోళనకు పెద్ద ఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదింటి ఆడపడుచుల కళ్యాణానికి తులం బంగారం ఇస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు ఏకంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లకే ఎసరు పెడుతున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ విమర్శలు గుప్పించారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించడం దీనినీ ఎత్తివేయకుండా ప్రభుత్వం సంసిద్ధంగా లేకపోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ఎదుట భారత రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ధర్నాకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. "నూరు అబద్దాలైన ఆడి ఒక పెళ్లి చేయాలని" ఆనాడు పెద్దలు నానుడి అంటూ ఉండేవారని పేద ఇంటి పిల్లలకు పెళ్లి చేయడానికి కన్న తల్లిదండ్రులు పడుతున్న తాపత్రయం ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 2014లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 51 వేల రూపాయల పారితోషకంతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి బృహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టారని, అలాగే పేదల అవసరాలకు అనుగుణంగా వారి ఇబ్బందులు గుర్తించి వాటిని లక్ష రూపాయలకు పైగా కేటాయించారని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి పై ఎవరో హైకోర్టులో రెడ్ పిటిషన్ వేగా కోర్టు ఐదు సందర్భాలలో ప్రభుత్వాన్ని సంజయ్షా కూరగా ప్రభుత్వ లీడర్ ఎవరు తగువిధంగా స్పందించలేదని అంజయ్య యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పేద ప్రజల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ఎతివేసేందుకు కుట్ర చేస్తుందని అందుకే ఉన్నత న్యాయస్థానానికి సమాధానం చెప్పుకోలేకపోయిందని అందుకే ఈ పథకాలపై స్టే విధించడం జరిగిందని అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నో ప్రగల్బాలు పలికారని రెండున్నర సంవత్సరాలు ప్రభుత్వం వచ్చి పాలన కొనసాగుతున్న తులం బంగారం ఇవ్వకపోగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి బృహత్తర పథకాలను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలు సామాజిక అంశంతో ముడిపెట్టి చూడాలని అంజయ్య యాదవ్ ప్రభుత్వానికి అప్పీల్ చేశారు. ఎందుకంటే పేద కుటుంబాల్లో ఆడపిల్లలు కన్న తల్లిదండ్రులకు భారం అని భావించి ఆడపిల్లలను అంగట్లో అమ్మివేస్తున్నారని చదువులు చదివిపించడం లేదని ఇలాంటి సమయంలో ఆడపిల్ల పుట్టగానే కెసిఆర్ ప్రభుత్వం ఆనాడు కెసిఆర్ కిట్ ద్వారా 13 వేల రూపాయలు ఇస్తుందని ఆ తర్వాత విద్య తదితర పథకాలలో ప్రాధాన్యత ఇస్తుందని పెళ్లి చేసి పంపే వరకు కళ్యాణ లక్ష్మి అందజేస్తుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య గుర్తు చేశారు. ఆడపిల్ల కోసం గత ప్రభుత్వం ఎంతో తాపత్రయపడి వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు రూపొందించింది అని గుర్తు చేశారు. ప్రభుత్వం కోర్టు అంశంలో వెంటనే స్పందించి విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజలను చైతన్యవంతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ మహిళ స్త్రీ శిశు సంక్షేమ రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ మండల, మున్సిపల్, గ్రామ, వార్డు అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# చౌటుప్పల్‌లో బీజేపీ, బీజేవైఎం నాయకుల నిరసన

**వందేమాతర గేయాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి...**

**జాతీయ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది...**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్**

**బీజేపీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్**

**బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్**




**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** కాంగ్రెస్ నాయకులు వందేమాతర గేయాన్ని అవమాన పరచిన కాంగ్రెస్ తీరుని నిరసిస్తూ, వందేమాతరం గేయాన్ని అవమాన కరంగా వివరించారని ఆరోపిస్తూ సోమవారం చౌటుప్పల్లో బీజేపీ,బీజేవైఎం నాయకులు, విద్యార్థులు కలిసి వందేమాతర గేయాన్ని ఆలాపిస్తూ తమ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చౌటుప్పల్ పట్టణంలోని తంగడి పల్లి రోడ్డులోని నేతాజీ విగ్రహం దగ్గర నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశి గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, నాయకులు వందేమాతర గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... భారతదేశభక్తి, జాతీయ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బీజేవైఎం నల్గొండ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ మాట్లాడుతూ.. స్వతంత్ర సమయంలో ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపిన వందేమాతర గేయాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని వారు అన్నారు. జాతీయ చిహ్నాలు, జాతీయ గీతాలు దేశభక్తికి సంబంధించిన ప్రతీకలని అన్నారు.రాజకీయ నాయకులు దేశభక్తి గీతాలను కచ్చితంగా గౌరవించ వలసిన అవసరం ఉందని తెలిపారు.భవిష్యత్ తరాలకు దేశభక్తి,జాతీయ సమైక్యత, స్వతంత్ర సమర విలువలను తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్,బిజెపి చౌటుప్పల్ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ బుడ్డా సురేష్, సీనియర్ నాయకులు రమణగోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య, చిరంజీవి, పోలేపల్లి లక్ష్మి, ఉడుగు వెంకటేశం, బీజేవైఎం నాయకులు ఉప్మాగుల నాగరాజు, పందుల శరత్ కుమార్, గౌతమ్,ప్రకాష్,కార్తీక్, సన్నీ,నాగరాజు,స్థానిక ప్రజలు పాల్గొని వందేమాతర గీతాలాపనతో తమ దేశభక్తిని చాటుకున్నారు.

## రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహణ




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు చక్కని క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. దేశ సార్వభౌమాధికారానికి ప్రతీకగా నిలిచే జాతీయ జెండాను గౌరవించడంతో పాటు విద్యార్థుల్లో దేశభక్తి భావనను పెంపొందించుకోవాలని కోరారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొంది, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి. సునీతతో పాటు అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

**ఏఐవైఎఫ్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గుండెబోయిన భాస్కర్**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** సెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ లో ఏఐవైఎఫ్ గోడ పత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ...దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.యువత చెడు వ్యసనాలకు,చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సమాజానికి తమ వంతు సేవ చేయాలని తెలిపారు. దోపిడీ,అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. సమగ్ర యువజన విధానం అమలు కోసం, విద్య వైద్య ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని, ఇదే తరుణంలో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర మూడో మహాసభలు భవిష్యత్తు యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, ఎఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన భాస్కర్, బరిగెల వేణు, ఉడుత రాజు, బత్తుల సాయి తేజ, భాను, సిపిఐ నాయకులు ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి





**ఇచ్చోడ అక్షిత న్యూస్:** నాగుల చవితి పర్వదినాన్ని సోమవారం జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలతోపాటు, ఆయా గ్రామా ల్లోని పుట్టల వద్దకు భారీగా మహిళ భక్తులు చేరుకుని నాగ దేవతలకు పాలు పోసి, ప్రత్యే క పూజలు చేసి మొక్కులు తీర్చు కున్నారు. నాగుల పుట్టను పూజిస్తే దోషాలు తొలగి, సంతాన సౌభాగ్యం, కుటుంబ సుఖసంతోషాలు కలు గుతాయని వేద పండితులు తెలిపారు. ఇచ్చోడ మండలంలోని పురాతన మల్లికార్జునాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. మల్లన్న దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే భారీగా బారులు తీరారు. గంటల కొద్ది క్యూలో నిల్చున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

## సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించాలి సిపి

**పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఇటీవల ఎన్నికైన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు, వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులను పోలీస్ కమిషనర్‌కు పరిచయం చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కె. కరుణాకర్, ఉపాధ్యక్షులుగా బి. సతీష్, బి. శరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇ. వీరభద్రరావు, సంయుక్త కార్యదర్శిగా టి. నరేష్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎస్. ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా బి. నరేష్, కార్యనిర్వాహక సభ్యులుగా ఎం. తులసి, సి.హెచ్. మహేందర్ యాదవ్, ఏ. రమేష్, ఎన్. ప్రవీణ్, ఎం.డి. తాజుద్దీన్, పి. సర్వేశ్ ఉన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి అండగా నిలుస్తూ, స్ఫూర్తిదాయకంగా పనిచేయాలని సీపీ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, సదయ్యతో పాటు నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మన్మథ్‌లో విషాదం

**గౌతమి కుటుంబానికి డాక్టర్ రమాదేవి పరామర్శ...**





**లోకేశ్వరం,ఆగస్టు 17అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని మన్మథ్ గ్రామానికి చెందిన వివాహిత గాంధారి గౌతమి,మానసిక ఒత్తిడి తాళలేక ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని డాక్టర్ పడకంటి రమాదేవి, ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె మన్మథ్ గ్రామాన్ని సందర్శించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గౌతమి తండ్రి గాంధారి శ్రీనివాస్,భర్త జి. సాయనాథ్,లతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ తీరని కష్టకాలంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.గౌతమి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిఖిల్‌రెడ్డి,సామరాజు, సంతిరాజన్న, శ్రీనివాస్, భోజన్న,రాజశేఖర్,చిన్న భోజారెడ్డి,సాయన్న తదితరులు పాల్గొన్నారు...

# మల్లికార్జున ఖర్గేపై కుల వివక్షకు నిరసనగా భారీ ర్యాలీ

**అంటరానితనాన్ని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్**





**కొత్తగూడెం అక్షిత న్యూస్:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పట్ల కుల వివక్ష, అంటరానితనము ఘటనను నిరసిస్తు రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు భద్రాద్రి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ అమరవీరుల స్తూపం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్బంగా గద్దల రమేష్ 25వ డివిజన్ కార్పొరేటర్ కనుకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రాంలీలా మైదానంలో ఖర్గే ప్రసంగించిన వేదికను అనంతరం 'శుద్ధీకరణ' పేరుతో హవన్ నిర్వహించడం రాంసేన ముసుగులో బీజేపీ శక్తులు చేస్తున్న కుల, మతపర మైన రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఈ ఘటనను సామాజిక సమానత్వానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన చర్య అని, ఒక దళిత నాయకుడు దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదికల్లో ఒకటైన రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయన ప్రసంగించిన వేదికను శుద్ధి చేయడం ద్వారా అంటరానితన భావజాలాన్ని ప్రోత్సహించే ప్రయత్నం జరిగిందని వారు ఆరోపించారు..

**చర్యలు తీసుకునే వరకు పోరాటం**

కుల వివక్షకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. బాధ్యులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వారిపై రాజ్య ద్రోహం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి**

దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా ఎవరినీ అవమానించకూడదని, ప్రతి పౌరుడికి సమాన గౌరవం కల్పించాలన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అంటరానితనం వంటి వివక్షకు వ్యతిరేకంగా సామాజిక చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఖర్గేపై జరిగిన ఈ ఈ ఘటనను కేవలం రాజకీయ వివాదంగా కాకుండా సామాజిక సమానత్వం, దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా చూడాలని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**నిరసన ధర్నాకు ఎమ్మెల్యే కూనంనేని సంఘీభావం**

ఖర్గేపై కుల వివక్షకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన ధర్నాకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సంఘీభావం తెలిపారు. కుల, మత వివక్ష రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కూనంనేని అన్నారు. ఖర్గే ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం జరిగే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఒక్కసారి ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ చైర్మన్ గడ్డం రాజశేఖర్, స్టేట్ జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్, కార్పొరేటర్ కేకే శ్రీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆంతోటి పాల్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కల్లెపల్లె చంద్రశేఖర్, వైస్ చైర్మన్, పడిసిరి శ్రీనివాస్, జాడి శ్రీనివాస్,ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీలు, మోదుగు రామకృష్ణ, దార చిరంజీవి, సంపత్ కుమార్, బత్తినేని జనరల్ సెక్రెటరీలు దీపంగి వెంకటరమణ,రాజశేఖర్, భారతి, జయమ్మ, జిల్లా కార్యదర్శి పుల్లూరి కుమార్,పినపాక నియోజకవర్గం అధ్యక్షులు, కొట్టే అనిల్ కుమార్ పాల్వంచ టౌన్ అధ్యక్షులు, మహిళ టౌన్ అధ్యక్షురాలు రాణి సదాశివ, మండల అధ్యక్షులు ఇందు కుమార్, పడుతుర్ రవి, పాలకుర్తి రవి, మచ్చ రాజా, మంద బాబు,తదితరులు పాల్గొన్నారు

# సైబర్ అవగాహనలో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

**'సురక్షా కా తిరంగా' కార్యక్రమంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున చేతుల మీదుగా పురస్కారం**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ఆన్ లైన్ సైబర్ నేరాలను నిరోధించేలా నిర్వహించిన రాష్ట్ర స్థాయి షార్ట్ వీడియో, రీల్ పోటీలో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అగ్రస్థానం సాధించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) తన స్పార్క్ (అవగాహన, బాధ్యతాయుతమైన సైబర్ స్పేస్ కోసం విద్యార్థి కార్యక్రమం)లో భాగంగా 'సురక్షా కా తిరంగా: అప్రమత్తంగా ఉండండి, క్షుణ్ణంగా తెలుసు కోండి, సైబర్ సురక్షితంగా ఉండండి' పేరిట బంజారాహిల్స్ లోని ఇంటిగ్రెటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఈ పోటీలను నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున, తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాదులో పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ సహా పలువురు ప్రముఖులు, సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు.'మోసాల నుంచి స్వేచ్ఛ' అనే ఇతివృత్తంతో స్వాతంత్ర్య దినోత్సవ సైబర్ అవగాహన ప్రచారంలో భాగంగా, విద్యార్థులు, ప్రజలు సురక్షితమైన డిజిటల్ పద్ధతులను అవలంబించేలా, సైబర్ బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రోత్సహించడానికి, ఆన్ లైన్ మోసాలను నివారించడంపై అవగాహన కల్పించడానికి టీజీసీఎస్బీ రాష్ట్ర వ్యాప్తంగా ఒక లఘు వీడియో, రీల్ పోటీని నిర్వహించింది.హైదరాబాదు ప్రాంగణంలోని గీతం స్పార్క్ క్లబ్ ఈ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని, తమ ప్రభావవంతమైన సృజనాత్మక ప్రదర్శనకు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సైబర్ భద్రతను, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తనను ప్రోత్సహించడంలో వారు చేసిన కృషికి గుర్తింపుగా, ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.సైబర్ అవగాహన ప్రచారానికి విద్యార్థులు చేస్తున్న కృషికి మద్దతునిచ్చిన సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాలరెడ్డి సహకారంతో గీతం జట్టు ఈ పోటీలలో పాల్గొంది. సురక్షితమైన, మరింత బాధ్యతాయుతమైన డిజిటల్ వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో చేపట్టిన ఈ పోటీలలో విద్యార్థులు చూపిన సృజనాత్మకత, అవగాహన, చురుకైన భాగస్వామ్యానికి గీతం నాయకత్వం వారిని అభినందించింది. ఈ విజయం, గొప్ప సామాజిక చైతన్యం కల్పించడం కోసం తమ జ్ఞానాన్ని, ప్రతిభను వినియోగించడంలో గీతం విద్యార్థులకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ణన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు గీతంకు గర్వకారణమే గాక, సైబర్ అవగాహన, బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగం, సామాజిక ప్రాముఖ్యత గల కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యంపై విశ్వవిద్యాలయం నిరంతరం చూపుతున్న ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది.

# ముధోల్ నియోజకవర్గంలో 2,22,246 మంది ఓటర్లు..

**మహిళా ఓటర్లదే పైచేయి**

**ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల.. బీఎల్ఓలకు జాబితాలు అందజేత**



**నిర్మల్ అక్షిత బ్యూరో, ఆగస్టు 17:** ముధోల్ శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డ్రాఫ్ట్ ఎలక్టోరల్ డేటాను సోమవారం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ జాబితాలను బీఎల్ఓలకు అందజేశారు. కార్యక్రమంలో డీటీ ఎలక్షన్ ముత్యంతో పాటు బీఎల్ఓలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ జాబితాలను ఆయా బీఎల్ఓలు తమ పరిధిలోని నోటీస్ బోర్డులపై ప్రదర్శించి ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. ప్రజలు జాబితాలను పరిశీలించి తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని అధికారులు సూచించారు. తప్పులు, అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే నిబంధనల ప్రకారం తెలియజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**312 పోలింగ్ స్టేషన్లు**

ముధోల్ నియోజకవర్గ పరిధిలోని కుబీర్, కుంటాల, నర్సాపూర్-జి, భైంసా, లోకేశ్వరం, ముధోల్, బాసర, తానూర్ మొత్తం 8 మండలాల్లో కలిపి 312 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. గతంలో మొత్తం 311 పోలింగ్ స్టేషన్లు ఉండగా, తానూర్ మండలంలోని కళ్యాణి గ్రామపంచాయతీ కొత్తగా ఏర్పడటంతో ఒక పోలింగ్ స్టేషన్ పెరిగి 312కు చేరింది.

**మండలాల వారీగా ఓటర్ల వివరాలు**

కుబీర్‌లి మండలంలో 52 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 35,833 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 17,675, మహిళలు 18,158 మంది ఉన్నారు.

కుంటాలలిలో 23 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 17,269 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 8,379, మహిళలు 8,890 మంది ఉన్నారు.

లినర్సాపూర్-జిలి మండలంలో 11 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 8,047 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 3,828, మహిళలు 4,219 మంది ఉన్నారు.

భైంసాలి మండలంలో 88 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అత్యధికంగా 65,001 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 32,275, మహిళలు 32,718, ఇతరులు 8 మంది ఉన్నారు.

లోకేశ్వరంలి మండలంలో 38 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 27,063 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 12,762, మహిళలు 14,299, ఇతరులు 2 మంది ఉన్నారు.

ముధోల్‌లి మండలంలో 35 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 25,488 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 12,362, మహిళలు 13,125, ఇతరులు ఒకరు ఉన్నారు.

బాసరలి మండలంలో 20 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 14,234 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 6,923, మహిళలు 7,311 మంది ఉన్నారు.

తానూర్‌లి మండలంలో 45 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 29,311 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 14,508, మహిళలు 14,803 మంది ఉన్నారు.

**మొత్తం 2.22 లక్షలకుపైగా ఓటర్లు**

ముధోల్ నియోజకవర్గంలోని 8 మండలాల్లో కలిపి 2,22,246 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,08,712 మంది పురుషులు, 1,13,523 మంది మహిళలు, 11 మంది ఇతరులు ఉన్నారు. మొత్తం లింగ నిష్పత్తి 1,044గా నమోదైంది. మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే 4,811 ఎక్కువగా ఉంది. ప్రజలు తమ ఓటరు వివరాలను డ్రాఫ్ట్ జాబితాలో పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే సంబంధిత బీఎల్ఓల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు.

# వందేమాతరం పట్ల కాంగ్రెస్ అగ్రనేతల వైఖరిని ఖండిస్తూ బీజేవైఎం నిరసన



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ అత్యున్నత జాతీయ గేయమైన 'వందేమాతరం' ఆలాపన వేళ కాంగ్రెస్ అగ్రనేతలు ప్రదర్శించిన నిర్లక్ష్యం, గేయం పట్ల అవలంబించిన అవమానకర వైఖరిపై కరీంనగర్ బీజేవైఎం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. సోమవారం కరీంనగర్ కోర్టు చౌరస్తాలో భారతీయ జనతా యువ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వందేమాతరం సంపూర్ణ ఆలాపన జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ తీవ్రంగా మండిపడ్డారు. జాతీయ గేయం పట్ల కనీస గౌరవం ప్రదర్శించకపోగా, ఇతరులతో మాట్లాడుతూ ఆలాపనకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం దేశ ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని ఆయన ధ్వజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశభక్తిని చాటాల్సిన పవిత్ర వేదికపైనే జాతీయ గేయానికి అవమానం జరగడం క్షమించరాని నేరమని వారు ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అగ్రగణ్యమైన స్థానం ఉన్న వందేమాతరం గేయాన్ని అవమానించిన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి,బిజెపి జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిగంటి కుమార్ బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి కొనసాగించాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన కల్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమ మాట్లాడుతూ.. గతంలో పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడిందన్నారు. ప్రస్తుతం ఈ పథకం అమలుపై అనిశ్చితి నెలకొనడంతో పేద కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కల్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

కల్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని కోరారు. పేద కుటుంబాలపై భారం పడకుండా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గూడూరు ప్రవీణ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ మ్యాన రవి బొల్లి రామ్మోహన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బత్తుల వనజ మంచే శ్రీనివాస్ కౌన్సిలర్లు రమేష్ నీరజ రమ్య మంచే రేణుక చేరాల స్వాతి గజవింకర్ రాజన్న పరకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## శ్మశానవాటిక, చెరువు అలుగు వద్ద చెత్త డంపింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణిలో పట్టణ ప్రజల వినతి**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట పట్టణంలోని దుబ్బాక రోడ్డులో ఉన్న శ్మశానవాటికతో పాటు వెంకట్రామయ్య చిన్న చెరువు అలుగు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా చెత్త, వ్యర్థాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ప్రజావాణిలో అధికారులను కోరారు.పట్టణంలోని కొందరు పాత ఇనుప సామాను వ్యాపారులు ఇనుప సామాను కొనుగోలు ద్వారా వచ్చిన వ్యర్థాలను, ట్రాక్టర్ యజమానులు పాత ఇళ్ల కూల్చివేత వ్యర్థాలను ఇక్కడే వేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా యాటలు కోసే వారు, మాంసం విక్రయదారులు మిగిలిన తోలు, ఎముకలు తదితర వ్యర్థాలను, కొందరు వ్యక్తులు తమ ఇళ్లలోని చెత్తను కూడా ఈ ప్రాంతంలో పడేస్తున్నారని ఆరోపించారు. దీంతో శ్మశానవాటిక పరిసరాలు పూర్తిగా డంపింగ్ యార్డుగా మారి దుర్గంధం వెదజల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చెత్త పేరుకుపోవడంతో పందులు, కుక్కలు, కోతులకు ఈ ప్రాంతం ఆవాసంగా మారిందని, ముఖ్యంగా రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులపై కుక్కలు, కోతులు దాడి చేయడంతో వాహనదారులు గాయపడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని తెలిపారు.అలాగే చెరువు అలుగు పారే ప్రాంతంలోనే వ్యర్థాలను వేయడంతో వర్షాలు కురిసి చెరువు నుంచి అలుగు పారే సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉందని, తద్వారా చెరువు కట్టకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ప్రజావాణిలో కోరారు.

# ఎస్సారెస్పీ భూములను కాపాడండి...

## అక్రమార్కుల చెర నుంచి విడిపించి పేదలకు పంచాలి...

### కలెక్టర్‌కు గడ్‌చంద గ్రామస్థుల వినతి...



**లోకేశ్వరం, ఆగస్టు 17 (అక్షిత న్యూస్):** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల పరిధిలోని గడ్‌చంద గ్రామ శివారులో ఉన్న ఎస్సారెస్పీ (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) ప్రభుత్వ భూములను అక్రమ కబ్జాల నుంచి రక్షించాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకొని జిల్లా కలెక్టర్ బివేష్ మిశ్రాకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. గ్రామంలో అనేక నిరుపేద కుటుంబాలు సాగుకు గుంట భూమి కూడా లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రయోజనార్థం ఉన్న విలువైన ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను కొందరు స్థానిక భూస్వాములు,ఉద్యోగులు అక్రమంగా ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం వల్ల అర్హులైన పేదలకు తీరని అన్యాయం జరుగుతోందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులతో ఎస్సారెస్పీ భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, కబ్జాలను గుర్తించి తొలగించాలి.అక్రమార్కుల చెర నుంచి విడిపించిన ప్రభుత్వ భూమిని నిబంధనల ప్రకారం గుర్తించిన అర్హులైన నిరుపేద కుటుంబాలకు సుమారు 200 ఎకరాల వరకు పంపిణీ చేయాలి. భూ పంపిణీ సాధ్యం కాని పక్షంలో,ఆ భూమి తిరిగి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు సరిహద్దులను నిర్ణయించి ప్రభుత్వ ఆధీనంలో పకడ్బందీ రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తున్న వారిపై నిష్పక్షపాత విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

అధికారులు తక్షణమే స్పందించి భూకబ్జాలను అడ్డుకోవాలని, భూమిలేని నిరుపేదలకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరారు...

## ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల క్యాప్చర్ కార్యదర్శి చేయకుండా ట్రాక్టర్ డ్రైవర్‌తో చేపించడంపై చర్య తీసుకోవాలనీ వినతి

### అప్పాయిపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ చందర్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల క్యాప్చర్ కార్యదర్శి చేయకుండా ట్రాక్టర్ డ్రైవర్ తో చేపించడం పై చర్య తీసుకోవాలనీ అప్పాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్ వి రామ్ చందర్ సోమవారం లింగాల ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన నూతన పంచాయతీ కార్యదర్శి అతను ఇందిరమ్మ ఇండ్ల జాబితా క్యాప్చర్ ట్రాక్టర్ డ్రైవర్ తో చేపించడం జరుగుతుంది కనుక ఇట్టి విషయంపై చర్య తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా రైతు వ్యవసాయ పొలాలలో పాము పా0డు కోతి తీసుకోవడానికి కూలీలతో చేయించాలి కానీ జెసిపి తో చేసి ఎం బి రికార్డు చేసుకున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా జెసిపి తో పనులు చేయించిన వారిపై చర్య తీసుకోవాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబానికి గ్రామ సర్పంచి ఆర్థిక సాయం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలంలో ని రాంపూర్ గ్రామానికి చెందిన బండ సాయి లు ఆటో నడుపుతూ, వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే సాయిలుకు, హఠాత్తుగా గుండెపోటుతో మరణించినందున, సోమవారం గ్రామ సర్పంచ్ శెట్టే కొమురయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 వేల రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ తో పాటు, ఉప సర్పంచ్ నిమ్మ లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శెట్టే ఓజయ్య, బండారి అంజయ్య, బండ కనకయ్య, బండ ప్రశాంత్, రంగు రాములు గౌడ్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విమోచన ఉత్సవ సమితి కన్వీనర్‌గా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

### సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలి -- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ విమోచన ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారు ఏర్పాటు చేసిన తెలంగాణ విమోచన ఉత్సవ సమితి కన్వీనర్‌గా బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులుఎన్. రాంచందర్ రావుకు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో కూడా తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్‌గా పనిచేసి అనేక కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం తనకు ఉందని, ఇప్పుడు అప్పగించిన బాధ్యతను కూడా పూర్తి అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, అప్పటి హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని, రజాకారుల దాష్టీకానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. చివరకు అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని పేర్కొన్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతి సంవత్సరం స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వారి పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17కు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విస్మరించిందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో నిర్వహిస్తూ, తెలంగాణ విమోచన పోరాటం మరియు అమరవీరుల త్యాగాలకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ విమోచన చరిత్రను మరుగునపరచడం సరికాదని అన్నారు. నిజాం, రజాకారుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల త్యాగాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

## ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మార్వో నాగయ్యకు ఘన సన్మానం

### లింగారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ఆధ్వర్యంలో సన్మానం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఇటీవల ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్న ఫరూక్‌నగర్ మండల ఎమ్మార్వో నాగయ్యను లింగారెడ్డిగూడ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మార్వో నాగయ్యకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం లభించడం గర్వకారణమన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు చేస్తున్న కృషిని అభినందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మార్వో నాగయ్యను సన్మానించడం సంతోషంగా ఉందని సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, వీరేష్ గౌడ్, ఖదీర్‌తో పాటు గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని ఎమ్మార్వో నాగయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.